



# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ | శనివారం 31 -05-2025 | సంపుటి ; 01 సంచిక :172 | ఎడిటర్ ; పెనుగొండ సతీష్ | పేజీలు ; 08 | వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

## పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ

- వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ పీచమణిచాం
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ





**పట్నా,మే 30 (ఆకాంక్ష న్యూస్) :** పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన

మిగతాది 2 లో...

# 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయం

- ఆ ప్రాంత ఇప్పుడు దేశంలో మమేకం అయ్యింది
- అక్కడ ప్రజాప్రభుత్వ పాలన సాగుతోంది
- కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్



**న్యూఢిల్లీ,మే30 (ఆకాంక్ష న్యూస్) :** జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ స్వాగతించారు. ఆర్టికల్ 370 జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తుందన్నారు. తద్వారా దేశంలోనే ఆ రాష్ట్రం ఉన్నా.. మిగిలిన ప్రాంతాలతో వేరుగా ఉన్నట్లు- ఒక భావన అయితే తమకు ఉండేదన్నారు. కానీ ఈ ఆర్టికల్ రద్దుతో ఆ భావన తమలో పూర్తిగా పోయిందని తెలిపారు. ఈ ఆర్టికల్ రద్దు అనంతరం ఆ రాష్ట్ర ప్రజల నుంచి సానుకూల స్పందన

మిగతాది 2 లో...

# కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

- 75 ఏళ్లయినా రావణ కాష్టంలా రగులుతోంది
- ఆనాడే ఇందిర పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే
- రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల రాజేందర్



**హైదరాబద్ మే 30 (ఆకాంక్ష న్యూస్) :** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా అని నిలదీశారు. 370 ఆర్టికల్ ను రద్దుచేసి కశ్మీర్‌ని భారత దేశంలో

మిగతాది 2 లో...

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం

మిగతాది 2 లో...



**హైదరాబాద్,మే 30 (ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

## మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం

- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం

మిగతాది 2 లో...



**కాన్పూర్,మే 30 (ఆకాంక్ష న్యూస్) :** ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్

# మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క




**హైదరాబాద్,మే 30 (ఆకాంక్ష న్యూస్) :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ÷-లఫైఓవర్‌పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్‌ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపించిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

# బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే

## పరస్పర విరుద్ధంగా వ్యాఖ్యలు..ఆరోపణలు

## కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినా కానరాని మార్పు



**హైదరాబాద్,మే 30 (ఆకాంక్ష న్యూస్) :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే ఈ ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. తాను పార్టీలో ఉన్నంత కాలం అది కుదరదన్న ఉద్దేశంతోనే తనను కేసీఆర్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తనను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆరే తన నాయకుడుని, ఇతరుల నాయకత్వంలో తాను పనిచేయనంటూ కవిత చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. అయితే బీజేపీ హైకమాండ్ నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ తెలంగాణ బీజేపీ నేతల తీరు మారడం లేదు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

మిగతాది 2 లో...

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి:ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి

- బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే 30 (ఆకాంక్ష న్యూస్) :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారంగాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు

మిగతాది 2 లో...



# 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయం

వచ్చిందన్నారు. ఆ క్రమంలో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 65 శాతం మేర పోలింగ్ నమోదయిందని గుర్తు చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఏర్పా-ట్రైందని వివరించారు. ఇండినేషియాలో పర్యటనలో భాగంగా అక్కడి మేథావులు, విద్యా సంస్థల ప్రతినిధులతో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనే స్పష్టమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ చర్యలను ప్రపంచానికి చాటాలని భారత్ భావించింది. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 7 బృందాలను కేంద్రం ఏర్పాటు- చేసింది. ఈ ఏడు బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తూ.. ఆ యా దేశాల వేదికగా ఉగ్రవాదంపై పాక్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతున్నాయి. ఆ క్రమంలో జేడీ యూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలో ఓ ఎంపీల బృందం ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లో పర్యటిస్తుంది. ఈ బృందంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ సభ్యుడిగా ఉన్నారు. 2019, ఆగస్టులో జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే గతేడాది ఆగస్టులో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బరిలో నిలిచిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఈ ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ ఒమర్ ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై బీజేపీ మండిపడింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ ఇప్పటికే బీజేపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేయడమే కాకుండా.. ఆ పార్టీ ఎంపీలతో కలిసి సెల్ఫీలు దిగుతున్నారంటూ పార్టీ అధిష్టానం కాస్తా గుర్రుగా ఉంది. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ సైతం ఆర్టికల్ 370 రద్దును స్వాగతించడం పట్ల ఆ పార్టీ అధిష్టానం ఆయనపై ఎలా వ్యవహరిస్తుందోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే

వ్యాఖ్యలను పార్టీ నేతలే పట్టించుకోని పరిస్థితి. పార్టీకి నష్టం కలిగించేలా నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. గతంలో ఎన్వీఎస్ ప్రభాకర్ కూడా జూన్ 2న బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కాబోతోందంటూ సంచలన కామెంట్స్ చేశారు. అంతేకాకుండా దుబ్బాక ఎంపీ రఘునందన్ కూడా జూన్ 2న ఎమ్మెల్సీ కవిత కొత్తపార్టీ పెట్టబోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ నేతల కామెంట్స్ సొంత పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయి. నేతల మధ్య ఏదైనా అభిప్రాయాలు ఉంటే మీడియాకు చెప్పే ముందు రాష్ట్ర నాయకత్వంతో పాటు- జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, ఇవి చేయడకుండా ఎవరి తోచిన విధంగా వారు మీడియా ముందుకు వెళ్లి మాట్లాడితే పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందంటూ పార్టీ నేతలకు రెండు రోజుల క్రితం కిషన్ రెడ్డి చెప్పారు. అయితే కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పార్టీ నేతలు పట్టించుకోవడం లేదా లేక పార్టీలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయా అనే దానిపై పెద్ద ఎత్తున బీజేపీలో చర్చ జరుగుతోంది.

## ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి:ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి

చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ- కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

### కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం

### పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం



**న్యూఢిల్లీ,మే 30 (ఆకాంక్ష న్యూస్) :** ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయఅని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు- థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

# కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్



అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని.. మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమనని తెలిపారు. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారని.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోడీ అని కొనియాడారు. సమస్య పరిష్కరించడం ముఖ్యమని.. దేశ భద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు.. గల్లీలో వచ్చి తిడతారని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు.. మీరేమో తిడతారు.. ఇదేనా మీ నైజం? అని తీవ్రంగా మండిపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు. అందుకేనా వారికి గుండె కోతను మిగుల్చుతున్నారు? అని ఎద్దేవ చేశారు. అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారని నిలదీశారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారన్నారు. ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని.. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా? ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారన్నారు.

# నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

**న్యూఢిల్లీ,మే 30 (ఆకాంక్ష న్యూస్) :** పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి ఉంటే.. పాకిస్థాన్ నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను ఆయన కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ' 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా చీలిపోయింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే .. పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు-వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఇప్పటి వరకూ జరిగిందంతా వామ్ అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పూర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోడీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలుదకోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు.ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ- కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు- సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు.





ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

## కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మచిలీపట్నం గీతా మందిరం నందు మజ్జిగ పంపిణీ.



మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) : వేసవిని పురస్కరించుకుని ప్రతిరోజు పాదచారులకు, ప్రయాణికులకు, పుర ప్రజలకు మజ్జిగతో పాటు శీతల పానీయాలు మంచినీటి పంపిణీ వేసవి మొదలు నుండి నేటి వరకు పంపిణీ కొనసాగిస్తున్నామని ఆర్యవైశ్య సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు పాల్గొని ఆర్యవైశ్య సంఘం నాయకుల సేవలు అభినందనీయమని అన్నారు.

## శ్రీ దొంతులమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం



మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) : మచిలీపట్నంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ దొంతులమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో జరుగు నవగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ లొల్లా కుటుంబ శాస్త్రి బ్రహ్మత్వంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షధారణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం లింగతోభద్ర మండప దేవతారాధన, అగ్ని ప్రతిష్ట, దీక్షాహోమము, క్షీరాధివాసం, పంచగవ్యాధివాసములు, హారతి మంత్రపుష్పం నిర్వహించారు. రెండో రోజు శుక్రవారం నాడు ఉదయం నవగ్రహ జపాలు నవగ్రహ హోమం విగ్రహ సంప్రోక్షణ కార్యక్రమాలు పూర్తయినయి సాయంకాల%శీ% మచిలీపట్నం పురవీధుల్లో నవగ్రహ ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ధాన్యాదివాసం పుష్పాదివాసం సయ్యాదివాసం మొదలగు కార్యక్రమాలు జరుగుతాయని దొంతులమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, తెలియజేసారు. శనివారం ఉదయం 8 గంటల 12 నిమిషాలకి నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నవగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరినారు. తదుపరి మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించబడునని ఆలయ కమిటీ వారు తెలియజేసినారు.

## పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, (ఆకాంక్ష న్యూస్) : జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31వ తేదీనే ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుందని పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మే 31న చేపట్టే ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు సూచనలు చేశారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను వారి సొంత జలాలకు సురక్షితంగా పంపించాలి.

మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన 9 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వెట్టి చాకిరి కార్మికులను వారి సొంత జలాలకు సురక్షితంగా పంపించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి నాగర్ కర్నూల్, పెంట్లవల్లి మండలం, మల్లేశ్వరం గ్రామంలోని ఫిషింగ్ యూనిట్‌లో (09) మంది వెట్టిచాకిరి చేస్తున్న (బాండెడ్) కార్మికులను ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారిగా గుర్తించుట జరిగినది. కొల్లాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆ 9 మందిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, కృష్ణ, విజయనగరం, తూర్పు గోదావరి, విశాఖపట్నం, కడప, పశ్చిమ గోదావరి మరియు నెల్లూరు జిల్లాలకు చెందినవారని తెలియపరుస్తూ ఆ (9) మంది కార్మికులకు మే 27, 2025న విడుదల సర్టిఫికేట్‌లను జారీ చేస్తూ కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయమునకు తీసుకొనివచ్చి సురక్షితముగా అప్పగించుట జరిగినది. వారు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కలిశారు. తదుపరి జిల్లా కలెక్టర్ వారందరితో సంభాషించి, ప్రత్యేక చొరవ తీసుకొని ఆ (9) మంది కార్మికులను సురక్షితంగా వారి స్వంత జిల్లాలకు పంపించుటకు, వారి కుటుంబ సభ్యులకు అప్పగించుటకు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబుకు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వారు శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, విశాఖపట్నం, కడప, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాల కలెక్టర్ కార్యాలయముల అధికారులకు సురక్షితముగా అప్పగించుటకు కృష్ణాజిల్లా నుండి ప్రత్యేక సిబ్బందిని, పోలీసు సిబ్బందిని నియమించి సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయములకు సురక్షితముగా పంపించారు.

# నిరంతరంగా ఓటర్ నమోదు ప్రక్రియ జరుగుతుండాలి

### సెంట్రల్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం ఆదేశాలు.

విజయవాడ, (ఆకాంక్ష న్యూస్) : నిరంతరంగా ఓటర్ నమోదు ప్రక్రియ జరుగుతుండాలి అని సెంట్రల్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం అన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ నందు సెంట్రల్ నియోజకవర్గం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ నిరంతరాయంగా జరుగుతుండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అందుకు అనుగుణంగా ప్రతి ఏ ఈ ఆర్ వో తన పరిధిలో గల పోలింగ్ స్టేషన్లలో ఉన్న కాలేజీలలో ఒక ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసి ప్రతిరోజు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియను చేయాలని అధికారులను ఆదేశించారు. నమోదైన ప్రతి ఒక్కరికి పీ.వీ.సీ ఓటర్ కార్డ్ వారికి అందేటట్టు చర్యలు తీసుకోవాలి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో కూడా ఒక ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరంతరం ఓటర్ నమోదు ప్రక్రియను సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు అందేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక కుటుంబంలో ఉన్న ఓటర్లందరికి ఒకే పోలింగ్ బూత్ లో ఓటు వేసే అవకాశం వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ వి ఆర్ వో ల పర్యవేక్షణలో ప్రతిబిఎల్ఓ ప్రతి వీధిలో ఉన్న డోర్ నంబర్లలో ఉన్న ప్రజలను పూర్తిగా సర్వే చేసి వారికి ఉన్న పోలింగ్ కేంద్రాలు కూడా ఒకే చోట ఉన్నాయా లేదా వంటి విషయాలపై నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏ ఈ ఆర్ వో బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించి, వారిని ఎప్పటికప్పుడు



పర్యవేక్షిస్తుండాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు నరహరిశెట్టి నరసింహారావు (%×చీజ%), ఎన్ వీరభద్రరావు (%జూ×%), ఎం బాబురావు (%జూ× (వీ%)), తరుణ్ కాకాని (%దీజీూ%), ఎన్ సాంబశివరావు (%ఱజూ), +% సుందర్ పాల్ (%హ=జూ%), ఏ ఈ ఆర్ ఓ లు చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కే. ప్రభుదాస్, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, సెంట్రల్ తహసిల్దార్ ఎం వెంకటరామయ్య, నార్త్ సాహసిల్దార్ ఎమ్ సూర్యరావు, సెంట్రల్ డిప్యూటీ తహసీల్దార్ టీ. సురేష్ కుమార్, పాల్గొన్నారు.

# దేశప్రగతికి తోడ్పాటు అందించేలా మైనింగ్ రంగాన్ని తీర్చిదిద్దాలి:మంత్రి కొల్లు రవీంద్ర

### విజయవాడలో నిర్వహించిన అన్ ఎర్తింగ్ మినరల్ పొటెన్షియల్ ఆఫ్ ఏపీ సమ్మిట్‌లో మంత్రి కొల్లు రవీంద్ర

- ఏపీలో పుష్కలంగా ప్రకృతి వనరులున్నాయి
- దేశ భవిష్యత్తును మార్చేలా మైనింగ్‌లో మార్పులు రావాలి
- ఆర్థిక పురోగతి, పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వం సహకరిస్తుంది
- వేల్యూ యాడెడ్ పరిశ్రమలు ఏర్పాటుకు ప్రాధాన్యం




విజయవాడ, (ఆకాంక్ష న్యూస్) : రాష్ట్ర, దేశ భవిష్యత్తును మార్చగల సత్తా మైనింగ్ రంగానికి మాత్రమే ఉందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలోని నోవోటెల్‌లో విజయవాడ నోవాటెల్ లో నిర్వహించిన "Unearthing Mineral Potential of AP : Exploration to Auction - A Strategic Vison" సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. రాష్ట్రంలోని మేజర్ మినరల్స్ వెలికితీత కోసం ప్రత్యేకమైన సదస్సు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రఖ్యాత సంస్థలు, నిపుణల్ని కలుపుకుని రాష్ట్ర, దేశ మైనింగ్ రంగ భవిష్యత్తును మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రంలో లైమ్ స్టోన్, మాంగనీస్, ఐరన్ ఓర్, బంగారం, క్వార్జ్, ఫెల్స్పులర్ లాంటి మేజర్ మినరల్స్ నిల్వలు అపారం ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశ పారిశ్రామిక రంగ ముఖ చిత్రాన్ని మార్చగలమని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి వినియోగించుకోవాలి. మైనింగ్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాన్ని.. %+ూ×, ×దీవీ, వీజుజూ% ప్రతినిధులతో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది. 2015 నుండి సుమారు 29 మేజర్ మినరల్స్, ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగు మేజర్ మినరల్స్ కు వేలం నిర్వహించాం. మరో 70 మేజర్ మినరల్స్ వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. కేంద్ర మైనింగ్ రంగం నిర్దేశించిన %SMRI (State mining readiness index%) ప్రతిపాదించిన మూడు కేటగిరీలలో ఆంధ్రప్రదేశ్ %ూ% కేటగిరీలో నిలిచి ఒడిశా, ఛత్తీస్ గఢ్, కర్నాటక, మధ్యప్రదేశ్, గుజరాత్ లాంటి రాష్ట్రాలతో పోటీపడి ఈ స్థానం సాధించాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో చూపించిన శ్రద్ధ కారణంగానే ఇంతటి గొప్ప స్థానంలో నిలిచాం. రాష్ట్ర మైనింగ్ రంగంలో మనం అందుకోవాల్సిన మైలు రాళ్లు ఇంకా చాలా ఉన్నాయి. ప్రస్తుతానికి కేవలం 0.2 శాతం మాత్రమే జియోలాజికల్ మేపింగ్ ద్వారా గుర్తించాం. ఈ సమావేశం ద్వారా జాతీయ, ప్రైవేట్ మైనింగ్ ఏజెన్సీలకు మంచి అవకాశం కల్పిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ మైనింగ్ రంగంలో ఉన్న అవకాశాలను వెలికితీయడంతో భవిష్యత్తులో పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటు అందించండి. ఈ సమావేశం ద్వారా నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్ ఫ్లోరింగ్ ఏజెన్సీలకు స్వాగతం పలుకుతున్నాం. రాష్ట్రంలో అద్భుతమైన అవకాశాలున్నాయి. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వ పరంగా కూడా పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్స్, ఇన్వెస్టర్ సపోర్ట్ ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఈ సమావేశం ద్వారా ఆహ్వానం పలుకుతున్నాం. ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానం ద్వారా మాత్రమే మెరుగైన అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం బలంగా నమ్ముతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్ర మైనింగ్ రంగాన్ని విధ్వంసం చేశారు. ఫలితంగా రాష్ట్రం ఆదాయం కోల్పోయింది. ప్రజలు ప్రయోజనాలు కోల్పోయారు. వ్యవస్థల్లోని లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో ఏపీ మైనింగ్ రంగాన్ని అగ్రస్థానంలో నిలపాలని ప్రయత్నిస్తున్నాం. అందుకోసం పారదర్శకంగా వ్యవస్థలు పని చేయాలని భావిస్తున్నాం. అందులో భాగంగానే ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నాం. గత ఐదేళ్లు ఇసుక అంటే బ్రహ్మపదార్థంగా మార్చారు. నాలుగు మేజర్ మినరల్స్ ఆక్షన్ నిర్వహించడం ద్వారా ఆదాయం ఆకర్షిస్తున్నాం. సుదూరమైన సముద్ర తీరం అందుబాటులో ఉంది. అందులో విలువైన ఖనిజాలున్నాయి. వాటిని విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ ఉపాధికి ప్రాధాన్యం ఇవ్వాలి. పెట్టుబడులతో వచ్చే వారు మన ఖనిజ సంపదపై ఆసక్తిగా ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటుగా పారిశ్రామికవేత్తలు కూడా కలిసి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో మైన్స్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ సత్యన్నారాయణ మహాపాత్రో, %వీజుజూ% డైరెక్టర్ పంకజ్ పాండే,ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్రకుమార్, రఘుపతి పెద్దిరెడ్డి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.


# బుడమేరు వరదకు శాశ్వత నివారణగా సిసివాల్:మంత్రి నిమ్మల రామానాయుడు.

- పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల సీరియస్.
- ఏజెన్సీకి నోటీసులు జారీ.
- సిసి వాల్ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు.

మైలవరం, (ఆకాంక్ష న్యూస్) : గతంలో బుడమేరు వరదకు పడిన మూడు గండ్లను కలుపుతూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక సాగడంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, సీజన్ మొదలయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పనులు నెమ్మదించడంతో ఏజెన్సీకి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, సిఈ సుగుణాకరరావులతో కలసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. గతేడాది వచ్చిన బుడమేరు వరదల వల్ల విజయవాడ తీవ్రముంపుకు గురైందని, ఆగండ్లను పూడ్చడానికి గట్లపైనే ఉండి రాత్రింభవళ్ళు పనిచేశామని, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పది రోజులు బస్సులోనే ఉండి పర్యవేక్షించారని గుర్తు చేశారు. గతంలో కూడా పులివాగుకు వరదలు వచ్చిన సమయంలో ఇదే ప్రాంతంలో పలు మార్లు గండ్లుపడ్డాయని అధికారులు, స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం గతంలో పడిన మూడు గండ్లను కలుపుతూ శాశ్వతప్రాతిపదికన సిసి వాల్ నిర్మాణం కొరకు 23 కోట్ల రూపాయల అగ్రిమెంట్ వాల్యూతో టెండర్లు కూడా పిలిచి పనులు కూడా చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఐతే పనులు నెమ్మదిగా సాగుతుండటం, సరిపడినంత మెషినరీగానీ, సిబ్బంది గానీ లేకపోవడంతో ఏజెన్సీ, అధికారులపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా పనులు పూర్తి చేయడానికి వీలుగా సరిపడినంత మెషినరీ గానీ, సిబ్బంది గానీ సమకూర్చుకుని మూడు షిఫ్ట్ లలో, రాత్రి పగలు, పనులు చేయాలని ఆదేశించారు. వర్క్ షెడ్యూల్ ను రోజువారీ వేసుకుని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షిస్తూ యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని హెచ్చరించారు.



# ఘంటసాల ఏఎంసీ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలి:ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**ఘంటసాల, (ఆకాంక్ష న్యూస్) :** ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం, ఏఎంసీ ప్రమాణ స్వీకార కార్యక్రమ సన్నాహాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జూన్ రెండో తేదీ ఉదయం పది గంటలకు కొడాలి మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఘంటసాల ఏఎంసీ తోట కనకదుర్గ, పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహా పలువురు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని మండలాల నుంచి కూటమి పార్టీల నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చేలా శ్రద్ధ చూపాలని సూచించారు. సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ ఘంటసాల మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జనసేన పార్టీ మండలాల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, కోన రాజశేఖర్, టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కోట రాంబాబు, బొందలపాటి వీరబాబు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు (చినబాబు), ఏఎంసీ చైర్ పర్సన్ తోట కనకదుర్గ, వైస్ చైర్మన్ అత్తలూరి గోపీచంద్, సర్పంచులు ముప్పనేని రవిప్రసాద్, అంకం మారుతీరావు, ఎంపీటీసీలు బొప్పన భాను, సిద్ధినేని కుమార్ రాజా, సనకా వెంకట రాజేష్ బాబు, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, చెన్నగిరి సత్యనారాయణ, అన్నపరెడ్డి వెంకటస్వామి, సిద్ధినేని అశోక్ నాయుడు, ఉల్లి శేషగిరి, అడపా రాంబాబు, యర్రంశెట్టి దామోదర్, సుగ్గన పవన్ కుమార్, కొండవీటి శ్రీనివాసరావు, బండ్రెడ్డి మల్లికార్జున్, బండ్రెడ్డి హరి, రేపల్లె రవీంద్ర, అరజా కిరణ్ కాంత్, తోట రాజశేఖర్, గంగిశెట్టి బాబూ రాజేంద్ర, కమ్మిలి సాయి భార్గవ్, మడమల రంజిత్, ఉరిమి మణికాంత్, చెన్ను శివాజీ, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), పూతబోయిన కరుణ కుమార్, బాదర్ల లోలాక్షుడు, కామిశెట్టి శ్రీనివాస్, అరజా రాధిక, నల్లమోతు వీరయ్య, గుడివాక రామాంజనేయులు, కోనేరు శ్రీనివాసరావు, కమతం నరేష్, బచ్చు వెంకటేష్, యలవర్తి చిన్నా, గరికపాటి శ్రీనివాసరావు, కోసూరు నాగమల్లేశ్వరరావు, యర్రంశెట్టి సునీల్, కోసూరు నాగమల్లేశ్వర రావు (గుండురావు), మత్తి వంశీకృష్ణ, కోసూరు రామాంజనేయులు, మెరకనపల్లి నరేష్, కూరేటి రాఘవ, ఏఎంసీ డైరెక్టర్లు అంకాని మహేంద్ర, చుండూరు రామ కోటేశ్వరరావు, గుత్తి ధనలక్ష్మి, జంజనం కోటేశ్వరమ్మ, కొక్కిలిగడ్డ సరళ కుమార్, కోలపల్లి శ్రీవర్ష, కొమరగిరి నాగిని, కుక్కల కృష్ణకుమారి, ఎం.ప్రసాద్, షేక్ ఇబ్రహీం, సూదాని నందగోపాల్, పెద్దసంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లో ఇప్పటికే పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదయ్యాయి.

- రాష్ట్ర ప్రజలందరూ తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి.
- మనం తీసుకునే చిన్న జాగ్రత్త పెద్ద ప్రమాదం నుంచి రక్షిస్తుంది.
- సమస్యలను ఎదుర్కొనేందుకు టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది.
- ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులలో తగు జాగ్రత్తలు, ఏర్పాట్లు చేసి ఉన్నారు.



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్) :** గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదయ్యాయని, రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ వక్ఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సూచించారు.రాష్ట్రంలో కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ రాష్ట్ర ప్రజలకు పలు సూచనలు చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసులు తక్కువగానే ఉన్నా అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని, ముందస్తు జాగ్రత్తలతో మన కుటుంబాలను సమాజాన్ని రక్షించవచ్చు అని తెలిపారు. మనం తీసుకునే చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదం నుంచి రక్షిస్తాయని తెలిపారు. ప్రత్యేకంగా గర్భిణీలు, చిన్నపిల్లలు మధుమేహం, ఊపిరితిత్తుల హృదయ సంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించాలని, చేతులను తరచూ సబ్బుతో కడగాలని, ఎల్లప్పుడూ హ్యాండ్ శానిటైజర్ కలిగి ఉండాలని, దగ్గు జలుబు జ్వరం శ్వాస సంబంధిత ఇబ్బందులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా కోవిడ్ పరీక్ష చేయించుకోవాలని కోరారు. కోవిడ్ పట్ల మన బాధ్యత గల ప్రవర్తనే మన సామాజిక భద్రతకు మార్గం అవుతుందని, ఎవరు భయపడాల్సిన పనిలేదని, అప్రమత్తతతో ఉండటమే గొప్ప ఆయుధం అని తెలిపారు. సమస్యలను ఎదుర్కొనేందుకు టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో తగు జాగ్రత్తలు ఏర్పాట్లు చేసి ఉన్నారని తెలిపారు.

# జిల్లాలో గృహ నిర్మాణంలో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదు:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :** జిల్లాలో గృహ నిర్మాణంలో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదని, బాధ్యులైన వారిని సస్పెండ్ చేయక తప్పదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణం చాలా వెనుకబడి ఉందన్నారు.గత 15 రోజులు కిందట నుండి గృహ నిర్మాణంలో చాలా మండలాల్లో అనుకున్న స్థాయిలో పురోగతి లేదన్నారు. ఈనెల 13వ తేదీన సమీక్షించినప్పుడు 910 గృహాలను పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కేవలం 412 గృహాలు మాత్రమే పూర్తి చేశారన్నారు.మచిలీపట్నం పట్టణం, అవనిగడ్డ కోడూరు గన్నవరం చల్లపల్లి పెదపారుపూడి కృత్తివెన్ను మోపిదేవి గుడివాడ నాగాయలంక మండలాలు పురోగతిలో చాలా వెనుకబడ్డాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో గోడల(లింటల్) స్థాయిలో( ఎల్ ఎల్ )8,108 ఇల్లు, పైకప్పు స్థాయిలో (ఆర్ ఎల్) 2,148 ఇల్లు , రూఫ్ కాస్టింగ్ (ఆర్ సి) స్థాయిలో 588 ఇల్లు ఉన్నాయన్నారు. వీటిలో ఆర్ ఎల్ స్థాయిలోని ఇల్లు ఆర్ సి స్థాయికి, ఆర్సి స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణం వచ్చే సమావేశం నాటికి ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తి కావాలన్నారు.మరలా వచ్చే సమావేశం జూన్ నెల 13వ తేదీన నిర్వహిస్తామని ఆ తేదీ నాటికి పనితీరు మార్చుకోక నిర్లక్ష్యంగా ఉంటూ సరైన పురోగతి చూపకపోతే క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు బాధ్యులైన వారిని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తో సహా అందరిని సస్పెండ్ చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణం పై మండల ప్రత్యేక అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లతో పాటు వసతుల కార్యదర్శులు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో తరచూ సమావేశాలు నిర్వహించి నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రెండు రోజుల్లో సెంట్రింగ్ సామాగ్రి సంఘాలు మేస్త్రీలతో సమావేశం నిర్వహించి గృహ నిర్మాణ పురోగతిని సాధించాలన్నారు. గృహ నిర్మాణంలో పురోగతి చూపని వారి పై ఉదాసీన వైఖరి పనికిరాదని,వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనుటకు సంబంధిత దస్త్రాలను పంపించాలన్నారు.గత సమావేశంలో చెప్పినప్పటికీ కొందరు ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సమీక్షలు చేయకపోవడం సరైంది కాదని స్పష్టం చేశారు.గృహ నిర్మాణంలో గ్రామ వార్డు సచివాలయాల వసతుల కార్యదర్శుల సేవలను వినియోగించుకోవాలని ఉన్నతాధికారి నుండి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు.మార్చి 31వ తేదీతో గృహ నిర్మాణం గడువు పూర్తి అయినప్పటికీ భారత ప్రభుత్వం నుండి మరల పొడిగింపు ఉత్తర్వులు వచ్చాయి కాబట్టి ప్రస్తుతం గృహ నిర్మాణం జరుగుతోందని ఆ విషయం లబ్ధిదారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు.అంతేకాకుండా లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేసేందుకు గత మార్చి 25వ తేదీన ఉత్తర్వులు వచ్చినప్పటికీ ఆ విషయం ఇప్పటివరకు చాలా చోట్ల లబ్ధిదారులకు తెలియజేయకపోవడం సరైనది కాదని ఆ విషయం ఇకనైనా వెంటనే తెలియజేసి లబ్ధిదారులను గృహాలు నిర్మించుకొనేందుకు ప్రోత్సహించాలన్నారు .వచ్చే జూన్ ఒకటో తేదీన ప్రభుత్వ సెలవు అయినందున ఈనెల 31వ తేదీ శనివారం పింఛన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటరావు, టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ చిన్నోడు, మచిలీపట్నం, పెడన, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు ,వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద కుమారు, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, మత్స్యశాఖ జేడీ నాగరాజు, పలువురు ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



# అంచలంచెలుగా ఎదిగిన నాయకుడు బండి రామకృష్ణ:జూలూరి గౌరీ శంకర్




**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :** హెూటల్ కార్మికుని దశ నుంచి ప్రజలకు సేవ చేసే నాయకుడిగా ఎదిగి రావడం ఎంతో గొప్ప విషయం అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ ప్రముఖ కవి జూలూరు గౌరీ శంకర్ తెలిపారు.జీవితంలో అత్యంత కిందిస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పదవిని పొందటం ఆయన కృషికి నిదర్శనమని అభినందించారు.ఈ సందర్భంగా మచిలీపట్నంలో శుక్రవారం నాడు బండి రామకృష్ణ ను హెూటల్లో జనం మధ్య తన మిత్రుడు బండి రామకృష్ణను జూలూరు సన్మానించారు. బతుకు బండి లాగుతూ వచ్చిన వ్యక్తి సామాజిక వికాసంతో ప్రజా సేవకుడు కావడం ఆయన స్వయంకృషికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎం.డి. ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సల్ ప్లాంట్ లో అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్) :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శుక్రవారం ఉదయం ఎక్సెల్ ప్లాంట్, అజిత్ సింగ్ నగర్ లో అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు వి యం సి ఫైర్ సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా ఎక్సల్ ప్లాంట్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఎక్సటింగుషేర్ వాడి, మంటలను ఎలా ఆర్పాలి, వంటి విషయాలపై అక్కడున్న సిబ్బంది చే చేయించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ %చీ%. వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ %వీ%.రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**(ఆకాంక్ష న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ నెల 21 నుండి నెల రోజుల పాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తూ ఈ నెల 21 నుండి జరుగుచున్న యోగాంధ్ర-2025 కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికై ఈ నెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, ఉద్యోగులు అంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు.విశాఖపట్నం వేదికగా జూన్ 21 న జరుగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మెడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లు ను ఆదేశించారు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క థీమ్ తో 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికేట్ చేయడం జరిగిందని, ఆ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుపరచాలని ఆదేశించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సి.ఎస్. ఎం.టి.కృష్ణబాబు, సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం కమిషనర్ వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తదితరులతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

# అడవి పందుల దాడులతో ధాన్యం నష్టం...

**రుద్రంగి(ఆకాంక్ష న్యూస్) :** రైతులకు పంటల సాగు కాలం మారినా సమస్యలు మాత్రం తీరడం లేదు. ఒకవైపు నీటి ఎద్దడితో తెగలు పోతూ పోషించిన పంటలను కాపాడుకునేందుకు ఎంతో శ్రమ పడుతున్నారు. ఇంకొవైపు తుదిలో సహజ వాయుప్రభావాలతో తినదగని స్థితికి చేరిన ధాన్యాన్ని చూసి రైతులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. ఇటీవలి అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తి నష్టానికి గురైంది. ఇంకా ఈ సమస్య పరిష్కారమవకముందే, అటవీప్రాంతాలకు సమీపంలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో మరో విపత్తు రైతులను కుంగదీస్తోంది. అడవి పందుల దాడులతో ధాన్యాన్ని దెబ్బతీస్తున్న ఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి.రుద్రంగి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల్లో ఎండబెట్టిన ధాన్యపు కుప్పలను అడవి పందులు లక్ష్యంగా చేసుకుంటున్నాయి. కప్పిన టార్పాలిన్ కవర్లను చించి ధాన్యాన్ని చిందరవందర చేయడంతో రైతులకు పంట నష్టమవుతోంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, పందుల దాడులతో ధాన్యం తినడానికి కూడా పనికిరాని స్థితికి చేరిందని వాపోతున్నారు. మొన్నటివరకు వర్షాలతో తడిచిపోయిన ధాన్యం మళ్లీ ఎండబెట్టేలోగా పందుల దాడులతో మళ్ళీ ధ్వంసమవుతోంది. ఎవరి సహాయం కోరాలో కూడా అర్థం కావడం లేదు. అధికారుల సహకారం లేకుండా మా ధాన్యాన్ని ఎలా రక్షించుకోవాలో అర్థం కావడం లేదు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు, ప్రభుత్వానికి విన్నవిస్తూ, "కొనుగోళ్లను వేగవంతం చేసి, అటవీప్రాంతాలకు సమీపంగా ఉన్న ధాన్యాన్ని ప్రాధాన్యక్రమంలో కొనుగోలు చేయాలి. లేదంటే మిగిలిన పంట కూడా పందుల దాడులతో పూర్తిగా నాశనం అవుతుంది" అని అన్నారు.స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు, పౌర సరఫరా శాఖ వర్గాలు దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

## యార్లగడ్డ ఆదేశాల మేరకు డ్రైన్లపూడిక తీత పనులు ప్రారంభం



గన్నవరం, (ఆకాంక్ష న్యూస్) : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరంలో డ్రైనేజీల పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. వర్షాకాలం ప్రారంభం కావటంతో గ్రామాల్లోని డ్రైనేజీల పూడిక తీసి శుభ్రం చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ నిధులతో గన్నవరంలో డ్రైనేజీ పనులను ఈ నెల రెండో వారంలో పాటి దిబ్బల వద్ద ఎమ్మెల్యే వెంకట్రావ్ ప్రారంభించారు. వివిధ కారణలతో ఈ పనుల్లో జాప్యం జరుగ్గా ఈ సమస్య ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళింది. వెంటనే స్పందించిన యార్లగడ్డ డ్రైనేజీ పనుల్లో జాప్యం జరగటంపై సంబంధిత అధికారులను ప్రశ్నించిన ఆయన తక్షణమే పనులు చేపట్టాలని పంచాయతీ ఈఓ ని ఆదేశించారు. దీంతో శుక్రవారం ఉదయం నుంచి జాతీయ రహదారి పై డ్రైనేజీల్లో సిల్టు తీసి శుభ్రం చేసే పనిని గ్రామపంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికను చేపట్టారు. గన్నవరంలోని ప్రధాన డ్రైన్ లతోపాటు అంతర్గత రహదారుల్లోని డ్రైనేజీలలో పూడిక తీసి మురుగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఇంటింటా ప్రచారం.




చిగురుమామి (ఆకాంక్ష న్యూస్) :మండలంలోని చిగురుమామిడి సహా రేకొండ, బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, కొండాపూర్, నవాబుపేట, ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, ముల్కనూర్ తదితర గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించగా, అనంతరం గ్రామాల్లో విద్యార్థులతో కలిసి 2025-26 విద్యాసంవత్సరానికి పేర్లు నమోదు చేయాలనే ఉద్దేశంతో ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించి, పాఠశాలల మౌలిక వసతులు, బోధనావిధానాలు, కార్పొరేట్ స్థాయిలో అందిస్తున్న నాణ్యమైన విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు. గ్రామాల ప్రజలు ప్రభుత్వ పాఠశాలను ఆదుకోవాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. ఇంటింటా తిరిగి విద్యార్థుల వివరాలను నమోదు చేసుకున్నారు. జూన్ 2 నుండి ప్రతిరోజూ బడిబాట కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్టు మండల విద్యాధికారి వి. పావని తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి కావల్సిన పాఠ్యపుస్తకాలు ఇప్పటికే ఎమ్మార్సీకి వచ్చి సిద్ధంగా ఉన్నాయని ఆమె వెల్లడించారు.

## ఉడుముల వేట నలుగురు అరెస్ట్



మహబూబ్‌నగర్ (ఆకాంక్ష న్యూస్) : వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తూ ఉడుములను వేటాడిన నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలోని లింగాల మండలంలోని పద్మనపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పద్మనపల్లి గ్రామానికి చెందిన కాట్రాజు రాజు, కాట్రాజు నిరంజన్, రాయ బాలయ్య, బల్మూరి లింగస్వామి అనే నలుగురు రమేష్ గుండాల ప్రాంతంలో ఉడుములను వేటాడి తీసుకువస్తుండగా అటవీశాఖ సిబ్బందికి అనుమానం వచ్చి వారిని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో వారి వద్ద తొమ్మిది ఉడుములు లభ్యమయ్యాయని అధికారులు వెల్లడించారు. నిందితులను అదుపులోకి తీసుకున్న అటవీశాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ చర్యలో డీఆర్వో జయదేవ్, ఇతర అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు. అటవీ శాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ %-% వన్యప్రాణులను వేటాడటం శిక్షార్హమైన నేరమని, అలాంటి చర్యలు తీసుకుంటే కఠినమైన శిక్షలు ఎదురవుతాయని హెచ్చరించారు.

## శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సుతారి లక్ష్మన్ బాబు

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ ఐటీ, పరిశ్రమలు మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ పదవిలో ప్రజాసేవ చేసిన శ్రీ పాద రావు ఆశయాలను శ్రీధర్ బాబు ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తూ, నిరుద్యోగులు, చిరు వ్యాపారులు, కార్మిక వర్గం, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న శ్రేయోభిలాషిగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్‌గా కీలక పాత్ర పోషించిన నేతగా ప్రశంసించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సామాజిక న్యాయానికి కట్టుబడి అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్న జనహృదయ నాయకుడిగా శ్రీధర్ బాబు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని, ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఆన్లైన్ భగవద్గీత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విజేతలకు పెడన ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థలు సత్కారం

### భగవద్గీత గోల్డ్ మెడల్ విజేతలకు ప్రత్యేక అభినందనలు ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి.....



పెడన, (ఆకాంక్ష న్యూస్) : ఆవదూత దత్త పీఠాధిపతి పరమ పూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి 2025 సంవత్సరం 83వ పుట్టినరోజు సందర్భంగా భగవద్గీత చూడకుండా ఆన్లైన్ ద్వారా నిర్వహించిన పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విజేతలకు, భగవద్గీత పోటీలలో గతంలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి మొత్తం ఏడుగురికి పెడన పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థలైన ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వి సి కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా సంస్థలు స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు నిర్వహించిన సన్మాన సత్కార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట ప్రసాద్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో భగవద్గీత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విజేతలను ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో ఆధ్యాత్మిక రంగంలో మరిన్ని విజయాలను అందుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలని డా. కొల్లూరి అన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత ఆన్లైన్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విజేతలకు ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వరప్రసాద్ వి సి కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు తదితరులు భగవద్గీత ఆన్లైన్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన తమ్మన ధనలక్ష్మి అన్నపూర్ణ జల్లూరి శిరీష మామిడి లావణ్య తమ్మన భాను దత్త తమ్మన వెంకట దత్త చిట్టూరి ధరణి ఎర్ర జాను శ్రీ లతోపాటు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం వారు పెడన మండల వాసవి సేవాదళ్ కన్వీనర్ గా నియమించిన పాదర్తి శ్రీనివాసరావు ఆర్యవైశ్య మహిళా విభాగ్ పెడన మండల అధ్యక్షురాలిగా నియమించిన పరిశ నాగ సత్య లక్ష్మి సరోజినిలను దుశ్యాలువాతో ఘనంగా సత్కరించి గులాబీ మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా భగవద్గీత గోల్డ్ మెడల్ విజేతలతో పాటు వి సి కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు భగవద్గీత లోని కొన్ని శ్లోకాలు చదివారు. భగవద్గీత గోల్డ్ మెడల్ విజేత తమ్మన అన్నపూర్ణ మాట్లాడుతూ వద్గీత ఏ వయసు వారైనా చదవచ్చని భగవద్గీత చదివితే అన్ని విషయాల్లో మంచి అవగాహన కలుగుతుందని భగవద్గీత విశిష్టతను చెప్పిన విధానం పలువురిని ఎంతగానో ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ సభ్యులు చిట్టూరి రామారావు ఆర్యవైశ్య యువజన సంఘం తక్షణ మాజీ అధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు ఆలపాటి లక్ష్మీ కొమ్మూరి శారద కొల్లూరి మంజులత కార్యదర్శి కొమ్మూరి సుమన వి సి కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన ప్రధాన కార్యదర్శి జవాజీ మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ ఉపాధ్యక్షురాలు కొల్లూరి పద్మ కార్యవర్గ సభ్యులు జల్లురి భవాని తమ్మన సుశీల కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం టూరిజం కమిటీ కన్వీనర్ పరిశ నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు భార్యలు, తొమ్మిది పిల్లలు...

బెంగళూరు(ఆకాంక్ష న్యూస్) .: ముగ్గురు భార్యలు, తొమ్మిది మంది పిల్లలు... ఆ కుటుంబాన్ని పోషించాలన్న బాధ్యతతో ఓ వ్యక్తి దొంగతనాల బాట పట్టాడు. కుటుంబాన్ని ఆదుకోవాలనే తపన అతడిని నేర మార్గంలోకి నెట్టింది. ఆగడు... తన మైనర్ కుమారుడిని కూడా దొంగతనాలకే సిద్ధం చేశాడు. తండ్రీకొడుకులు కలిసి చేసిన దొంగతనంపై చివరికి పోలీసులకు చిక్కారు. ఈ సంఘటన కర్ణాటక రాజధాని బెంగళూరులో వెలుగుచూసింది. శ్రీరంగపట్నం, అనేకల్, చిక్కబళ్లాపుర ప్రాంతాల్లో వేర్వేరు గృహాలలో నివసిస్తున్న ముగ్గురు భార్యలు, తొమ్మిది మంది పిల్లలతో 35 ఏళ్ల బాబాజాన్ అనే వ్యక్తి పెద్ద కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆ కుటుంబ భారాన్ని మోయలేక దొంగతనాల వైపు మొగ్గుచూపాడు. అతడు బెంగళూరులో వరుస దొంగతనాలకు పాల్పడ్డాడు. అంతే కాకుండా తన కుమారుడిని కూడా దొంగతనంలో భాగస్వామిగా మార్చాడు. మే 7న బెట్టడసనపురలో 56 ఏళ్ల మహిళ ఇంట్లో తండ్రీకొడుకులు కలిసి చోరీకు పాల్పడ్డారు. మహిళ బట్టలు ఆరవేసేందుకు టెర్రస్‌కు వెళ్లిన సమయాన్ని ఆసరాగా చేసుకుని ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు దొంగిలించారు. ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. చివరకు బాబాజాన్ తన కుమారుడితో కలిసి అరెస్ట్ అయ్యాడు. విచారణలో బాబాజాన్ తనకు ముగ్గురు భార్యలు, తొమ్మిది మంది పిల్లలున్నారని, వారిని పోషించేందుకు ఈ దారిని ఎంచుకున్నట్టు ఒప్పుకున్నాడు. ఈ కేసు విచారణ ద్వారా మొత్తం 9 చోరీల కేసులను పోలీసులు ఛేదించారు. 180 గ్రాముల బంగారు ఆభరణాలు, 550 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం, నగదు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. పొట్టకూడు కోసం దొంగతనాల బాట పట్టిన ఈ వ్యక్తి కథ నగరంలో చర్చనీయాంశమైంది. కుటుంబ బాధ్యతలు ఒక్కోసారి నైతికతను కూడా మర్చిపోయేలా చేస్తాయన్న ఉదాహరణగా ఇది నిలిచింది.

# శివుని వాహనం నంది విలవిలలాడుతోంది

### వేములవాడ గోశాలలో అధికారుల నిర్లక్ష్యంతో భక్తుల కోడెలు మృత్యువాత





వేములవాడ(ఆకాంక్ష న్యూస్) : దక్షిణ కాశిగా పేరు గాంచిన శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు అత్యంత పవిత్రంగా భావించే కోడె మొక్కు సంస్కారం ప్రస్తుతం తీవ్ర విపత్తును ఎదుర్కొంటోంది. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ స్వామివారికి సమర్పించే నిజ కోడెల సంరక్షణలో దేవస్థాన అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. తాజాగా తిప్పాపూర్ గోశాలలో వసతుల కొరత కారణంగా 8 కోడెలు మృతి చెందిన ఘటన ఆలయ పాలనపై అనేక ప్రశ్నలు కలుగజేస్తోంది. శుక్రవారం మృతి చెందిన కోడెలను సిబ్బంది ఎలాంటి ఆవాజు లేకుండా గుట్టుగా ఖననం చేసినట్టు సమాచారం. భక్తులు నిత్యం సమర్పించే కోడెలు వరుసగా మృత్యువాత పడుతుండటంతో భక్తుల ఆవేదన ఎక్కువవుతోంది. ప్రస్తుతం గోశాలలో 600 కోడెలకు మాత్రమే వసతులు ఉండగా, వాటిని మించి 1250 పైగా కోడెలు ఉండటంతో నీరు, ఆహారం, వైద్యం వంటి ప్రాథమిక సౌకర్యాలు సరిగా లేక మృత్యువాత పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం కోడె మొక్కుల ద్వారా దాదాపు రూ.22 కోట్లు ఆదాయం సమకూరుతోంది. గతంలో భక్తులు సమర్పించిన కోడెలను రైతులకు పంపిణీ చేసే విధానం ఉండగా, అవకతవకలు వెల్లివిరిగిన తరువాత ఆ ప్రక్రియను అధికారులు నిలిపివేశారు. పట్టాదారు పాస్‌బుక్, అఫిడవిట్ ద్వారా కోడెలను పంపిణీ చేసే నిబంధనలు ఉండగా, కొందరికి పెద్ద సంఖ్యలో కోడెలు అప్పగించడం వివాదాలకు దారితీసింది. ఈ నేపథ్యంలో గోశాలలో పెరుగుతున్న సంఖ్యలో కోడెలను తగిన రీతిలో సంరక్షించాల్సిన బాధ్యత దేవస్థానానికి ఉన్నప్పటికీ, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భక్తులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వందల కోట్ల ఆదాయం ఉన్న ఆలయం కనీసం కోడెల సంరక్షణపై శ్రద్ధ చూపకపోవడం బాధాకరమని పలువురు మండిపడుతున్నారు.




## రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి..

హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇంద్ర పార్క్ వద్ద నిరుద్యోగ మహాసభ జేఏసి మోతిలాల్ నాయక్ ఆద్వర్యం లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. 5 సంవత్సరాల క్రితం కొత్తగా 23 జిల్లాలు ఇతర ఆఫీసులో పెద్ద ఎత్తున సృష్టించి మంజూరు చేశారు కానీ వీటికి ఇంత వరకు పోస్టులు సృష్టించే మంజూరు చేయలేదు. కేవలం పాత పోస్టులతోనే సర్దుబాటు చేశారు. దీని మూలంగా ఏ ప్రభుత్వ ఆఫీసులలో సరిపోను లేదు. ఆఫీసర్ స్థాయి పోస్టులలో ఒక్కొక్క ఆఫీసర్ కు 3,4 ఆఫీసులను ఇందార్జీలను పెట్టి సర్దుతున్నారు. కావున ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా సాగాలంటే ఇన్చార్జిలతో పూర్తిస్థాయి అదికారులను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కావున కొత్త నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా రాజ్యసభఎంపి ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 6 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, అలాగే పెద్ద యెత్తున తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 %ఇూ% ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటికి పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్-150 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో నిరుద్యోగ మహాసభ జేఏసి మోతిలాల్ నాయక్ ,తెలంగాణా క్రాంతి దళ్ అద్యక్షులు సంఘంరెడ్డి పృథ్విరాజ్ యాదవ్, ప్రసన్న హరికృష్ణ,తొలివెలుగు రఘు, సీనియర్ జర్నలిస్ట్ విట్టల్, మోతిలాల్ నాయక్ ,కోలా జనార్ధన్,రవి రాతోడ్ , నవీన్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య..



**రంగారెడ్డి జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చింతపట్ల గ్రామంలో ఓ వ్యక్తి ఇందిరమ్మ ఇల్లు రాకపోవడాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా పెద్ద ఆవేదనకు కారణమైన ఈ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ (44) అనే వ్యక్తి ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేశాడు. సొంతిల్లు లేకపోవడంతో అతని పేరు తొలుత లిస్టులో కనిపించినా, తుది మంజూరులో మాత్రం చోటు దక్కలేదు. అదే విషయాన్ని తట్టుకోలేక తీవ్ర మనోవేదనలో ఉన్న అశోక్, శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు తన చేతిపై "నా చావుకు కారణం ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేసిన కాంగ్రెస్ నాయకులు" అని రాసి ఉన్నట్టుగా పోలీసులు తెలిపారు. సంఘటనపై యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అశోక్‌కి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్రంగా విలపిస్తున్నారు. "ఇందిరమ్మ ఇల్లు రాకపోవడమే నా భర్త మృతికి కారణం" అని భార్య కన్నీటి ముద్దుగా తెలిపారు. గతంలో అశోక్ గ్రామ వార్డు సభ్యునిగా సేవలు అందించినప్పటికీ, సొంత ఇల్లు లేకపోవడం ఎంతో బాధాకరమని గ్రామస్థులు వాపోయారు. గ్రామ పంచాయతీ ఎదుట ఆందోళన అశోక్ మృతదేహాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉంచి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, బీఆర్ఎస్, సీపీఎం పార్టీల నేతల సమక్షంలో ధర్నా చేపట్టారు. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబం బోరున విలపించగా, గ్రామస్థులు సైతం ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనకారులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్ గౌడ్, ఇతర నేతలు సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబానికి మద్దతు తెలిపారు. గ్రామంలో ఉన్న రెండెకరాల ప్రభుత్వ భూమిని ఇళ్లులేని నిరుపేదలకు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు స్పందించక పోవడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్య పరిష్కరించక పోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మరణించిన వ్యక్తికి న్యాయం కలగాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.




# గిరిజన బాలికలకు జాకారం మినీ గురుకులంలో ప్రవేశానికి అవకాశం...



**ములుగు(ఆకాంక్ష న్యూస్) :** ములుగు జిల్లాలోని జాకారం గ్రామంలో గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల మినీ గురుకులంలో 2025%-%2026 విద్యా సంవత్సరానికి గాను గిరిజన విద్యార్థినుల కోసం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆసక్తిగల గిరిజన విద్యార్థినులు నేటి నుండి జూన్ 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల ప్రిన్సిపాల్ ఎం. అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం కోసం దరఖాస్తుతో పాటు పేరెంట్స్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యార్థినుల పుట్టిన తేదీ సర్టిఫికెట్, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. అన్ని పత్రాలతో కూడిన దరఖాస్తులను నేరుగా జాకారం మినీ గురుకులంలో సమర్పించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ప్రస్తుతం మొదటి తరగతిలో 30 సీట్లు, రెండవ తరగతిలో 12 సీట్లు, మూడవ తరగతిలో ఐదు సీట్లు భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ గుల్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడమే కాక, అన్నదానం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ, "మంత్రి శ్రీధర్ బాబు.. పేద ప్రజల సంక్షేమానికి, ఈ ప్రాంత అభివృద్ధికి అపారంగా కృషి చేస్తున్నారు. రాబోయే రోజుల్లో వారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి, తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని " అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు పీటీ స్వామి, ప్రముఖ జర్నలిస్టు దయానంద్ గాంధీ, మాజీ కార్పొరేటర్లు నీల గణేష్, కృష్ణస్వామి, సత్యనారాయణ, వీర్లపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు సురేష్ మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సాంఘిక స్పృహను ప్రదర్శిస్తూ, పెద్దల పట్ల గౌరవాన్ని చూపుతూ, మానవీయ విలువలు ప్రతిఫలించేలా చేపట్టిన వేడుకగా ప్రశంసలు అందుకుంది.

# కాళేశ్వరం పై అబద్ధాలు మానుకోవాలి




**కరీంనగర్(ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారానికి ఉపయోగించు కుంటోందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రస్తుతం రాష్ట్ర ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి చుక్క నీరు కూడా వాడలేదని, అయినప్పటికీ రికార్డు స్థాయిలో పంట పండిందని మంత్రి చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం" అని ఆయన ధ్వజమెత్తారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లక్షల మెట్రిక్ టన్నుల పంటలు పండినదానికి ప్రధాన కారణం కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టేనని స్పష్టం చేశారు.

### అబద్ధాలే కాదు.. అభివృద్ధి ఏంటి..?

ఉత్తమ్ కుమార్ రెడ్డి కరీంనగర్ జిల్లాకు ఇన్‌చార్జిగా వచ్చి ప్రజలకు ఏదైనా మేలు చేశారా? లేదా కేవలం బీజేపీ, బీఆర్ఎస్‌ను దూషించేందుకు మాత్రమే వచ్చారా అని సుంకె ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెబుతున్న విధానాన్ని తీవ్రంగా ఖండించారు. "ప్రాజెక్టులో 85 పిల్లర్లు ఉన్నా, కేవలం రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని చెప్పి, మొత్తం ప్రాజెక్టును క్షీణత చెందిందని ప్రచారం చేయడం దురుద్దేశపూరితమైనది" అని విమర్శించారు.

### నీటి రాజకీయాలు: చంద్రబాబు - రేవంత్ కుట్ర...?

చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కలిసి నీటిని పోలవరం వైపు వదిలేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2022-23 లో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండడానికి ప్రధాన కారణం కాళేశ్వరం నీరు అని గుర్తుచేశారు. "మిడ్ మానేర్ నిండింది, కరువు పరిస్థితులు తప్పించుకున్నాం, ఆ నీరు ఎక్కడినుంచి వచ్చింది?" అంటూ ఆయన ప్రశ్నించారు.

### రైతుల విషయంలో కాంగ్రెస్ వైఫల్యం...

ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేయకపోవడం, జీలుగు విత్తనాల కొరత, రైతుబంధు నిధుల విడుదల ఆలస్యం, ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వర్షాకాలం పంటల సాగు సమయం వచ్చిందని, రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాల్సిన ఈ సమయానికి ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.

### కేసీఆర్ నేతృత్వం, తెలంగాణ వ్యవసాయం అభివృద్ధి..

తెలంగాణ వ్యవసాయం ఈరోజు హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలకు పోటీనివ్వగలిగే స్థాయికి చేరుకుందని, దీని వెనుక ఉన్న శక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని సుంకె రవిశంకర్ వెల్లడించారు. రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా రైతు బీమా పథకాన్ని వెంటనే రెన్యూ చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం గురించి మరోసారి అవాస్తవాలు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజల మద్దతుతో నిర్మించిన, లక్షల ఎకరాలకు నీరు అందజేస్తున్న ప్రాజెక్టును రాజకీయం చేయడాన్ని ప్రజలు సహించరని ఆయన పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బిఆర్ఎస్ కు పోటీ చేయడానికి కనీసం అభ్యర్థులు లేరని బిజెపి ఎంపి రఘునందన్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ గా మారిన టిఆర్ఎస్ కు ప్రజలు విఆర్ఎస్ ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు ) బిజెపికి దగ్గరవుతున్నారని, బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. జనం గుండె చప్పుడుగా బిజెపి మారిందని పేర్కొన్నారు. తనపై వ్యక్తిగతంగా బురద జల్లేందుకు యత్నిస్తున్నారని, దొంగే దొంగా దొంగా అని అరిచినట్లుందని బిఆర్ఎస్ తీరు అని విమర్శించారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఎక్కడా లేదని, బిఆర్ఎస్ చెల్లని రూపాయని అన్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న పెయిడ్ బ్యాచ్ లపై కేసులు నమోదు చేయాలని సూచించారు. పెయిడ్ ఆర్టిస్టులతో పోస్టులు పెట్టిస్తున్నారని, ఎమ్మెల్యే కవిత కూడా ఆరోపించారని చెప్పారు. తెలంగాణలో మాజీ సిఎం కెసిఆర్ కుటుంబ ఆస్తులే పెరిగాయని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# భారీ గంజాయి పట్టివేత: లారీలో 730 కేజీల గంజాయి స్వాధీనం




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** హైదరాబాద్ కేంద్రంగా..తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలంలోని యర్నగూడెంలో పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. లారీలో అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు రూ.22 లక్షల విలువైన 730 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను దేవరపల్లి సీఐ బీ నాగేశ్వర నాయక్ మాధ్యమాలకు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన కర్రే శ్రీశైలం అనే లారీ డ్రైవర్ (లారీ నం. ఏపీ 16 టీఎక్స్ 5319) ఒడిశాలోని మల్కాన్ గిరి నుంచి గంజాయిని సీక్రెట్ కేబిన్‌లో నింపి హైదరాబాద్‌లోని నర్సిరెడ్డి, యాదయ్యలకు సరఫరా చేయటానికి తరలిస్తున్నాడు. వారిద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బుల ఆశ చూపడంతో శ్రీశైలం ఈ అక్రమ రవాణాకు ఒడిగట్టినట్లు వెల్లడించారు. అయితే లారీ దేవరపల్లి హైవే మార్గంలో గోల్డెన్ ఫిష్ ధాబా వద్ద ప్రమాదానికి గురయ్యింది. హైవే రోడ్డులో ఓ బైక్‌ను ఢీకొట్టడంతో, బైక్‌పై ఉన్న జంట అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి భయపడ్డ శ్రీశైలం లారీతో సహా అక్కడి నుంచి పారిపోయి, యర్నగూడెం గ్రామ శివార్లలోని ఇటుకల బట్టికి సమీపంలో సర్వీస్ రోడ్డుపై లారీని ఓ పక్కన పార్క్ చేశాడు. పోలీసులకు అందిన సమాచారంతో అక్కడికి చేరుకుని లారీని తనిఖీ చేసిన వారు 18 గంజాయి మూటలు (మొత్తం 730 కేజీలు) స్వాధీనం చేసుకున్నారు. అలాగే లారీ, ఒక సెల్ ఫోన్, రూ.1000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి శ్రీశైలంను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించారు. ఈ కేసులో ఇంకా నర్సిరెడ్డి, యాదయ్యల అరెస్టు కావాల్సి ఉందని సీఐ పేర్కొన్నారు. కేసు విచారణ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన దేవరపల్లి ఎస్సై, హెచ్సీ వీ.చక్రవర్తి, వీ.చంద్రశేఖర్, ఆరగవీ రమణ, షేక్ సలీం, పీ.రామారావులను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

# డాక్టర్ల నిర్లక్ష్యంతో మహిళ మృతి...?

**నిజామాబాద్ఆకాంక్ష న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యమే ఓ మహిళ మృతికి కారణమై ఉండొచ్చని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వేపూర్ మండలం పడిగల్ గ్రామానికి చెందిన రాధిక (32) అనే మహిళ, గత కొన్ని రోజులుగా వెన్ను నొప్పితో బాధపడుతుండగా, ఆమెను కుటుంబ సభ్యులు మంగళవారం స్థానికంగా ఉన్న ప్రతిభా హాస్పిటల్‌కు తరలించారు. వైద్యుల సలహా మేరకు గురువారం రాత్రి వెన్నుపూస (%రాజూఅఅవ%) కు సంబంధించిన శస్త్రచికిత్స చేశారు. ఆపరేషన్ అనంతరం రాధికను వెంటిలేటర్‌పై ఉంచారు. అయితే శుక్రవారం ఉదయం ఆమె ఆరోగ్యం హఠాత్తుగా విషమించడంతో మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు. గుండెపోటు వల్లే మరణం సంభవించిందని వారు వెల్లడించారు. ఈ సమాచారం వెలువడిన వెంటనే మృతురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యమే ఆమె మృతికి కారణమని ఆరోపిస్తూ, తీవ్ర స్థాయిలో నినాదాలు చేశారు. మృతురాలి భర్త సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, "నా భార్యకు వైద్యం పేరిట నిర్లక్ష్యంగా వ్యవహరించారు. సమయానికి తగిన వైద్యం అందించి ఉంటే ఆమె బతికే ఉండేది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి నగర సీఐ శ్రీనివాసరాజ్ ఆధ్వర్యంలో పోలీసులు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. దాదాపు ఐదు గంటలపాటు కొనసాగిన ఉద్రిక్తత అనంతరం అదుపులోకి వచ్చింది. ఈ క్రమంలో మృతురాలి బంధువులు, "మరణానికి కారణమైన వైద్యులను అరెస్ట్ చేయకపోతే ఆసుపత్రి వద్ద నుంచి కదలమని వైద్యులతో వాగ్వివాదానికి దిగారు. ఇక ఆసుపత్రి యాజమాన్యం స్పందిస్తూ, "శస్త్రచికిత్స సాఫీగా పూర్తైంది. అయితే అనంతరం అనూహ్య రక్తస్రావం ఏర్పడింది. ఇది రోగికి జన్యుపరమైన సమస్యల వల్ల జరిగి ఉండొచ్చని భావిస్తున్నాం. అనంతరం ఆమెకు కార్డియాక్ అరెస్ట్ (హృదయ సంబంధిత ఆపద) రావడంతో మృతి చెందింది," అని వెల్లడించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రాధిక మృతితో శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. కాగా, మృతురాలికి ఐదేళ్ల కూతురు ఉన్నట్టు తెలిసింది.

# పార్టీని కాపాడుకుకోవాలనేదే తన తపన

## కార్యకర్తల ఆవేదననే లేఖలో ప్రస్తావించా:ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడ్డానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. పార్టీని కాపాడుకుకోవాలనేదే తన తపన అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ..పదేళ్లుగా ఎంతో ఆవేదన అనుభవిస్తున్నానని, మాజీ సిఎం కెసిఆర్ కు లేఖ రాయడంలో తన తప్పు లేదని అన్నారు. కార్యకర్తల ఆవేదననే లేఖలో ప్రస్తావించానని పేర్కొన్నారు. లేఖను బయట పెట్టిన వారిని పట్టుకోవాలని సూచించారు. తనకంటూ సొంత జెండా, అజెండా లేదని చెప్పారు. కెసిఆర్ తప్ప మరో నాయకత్వాన్ని ఒప్పుకోనని, బిజెపిలో పార్టీ విలీనాన్ని తాను ఒప్పుకోనని కవిత తెలియజేశారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న ఏ పార్టీ బాగుపడలేదని, తాను జైల్లో ఉన్నప్పుడు బిజెపితో పొత్తు ప్రస్తావన ఆవేదన కలిగించిందని కవిత స్పష్టం చేశారు.

# గాంధీ భవన్ లో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మ దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** గాంధీ భవన్ లో కాంగ్రెస్ నాయకులు గజ్జెల కాంతం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ రావ్, కార్యదర్శి అల్లం భాస్కర్, గజ్జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలుమంత్రి శ్రీధర్ బాబు లాంగ్ లీవ్ అంటూ నేతల నినాదాలు చేసారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన వాయిదా



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన వాయిదా పడింది. దీంతో మంత్రి వర్గ విస్తరణ, టీ పీసీసీ పోస్టుల భర్తీ ఆశావహులకు ఆడియాశలు ఎదురయ్యాయి. సీఎం ఢిల్లీకి వెళ్లగానే మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం వెలువడుతుందని అందరూ భావించారు. కానీ ఆయన పర్యటన అర్ధాంతరంగా వాయిదా పడడంతో ఆశావహులు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.అయితే ఢిల్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డికి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌కు పార్టీ హైకమాండ్ నుంచి పిలుపు అందింది. శుక్రవారం పార్టీ వ్యవహారాలపై చర్చించాలని హైకమాండ్ వారికి సూచించింది. కానీ రేవంత్ పర్యటన వాయిదా పడడంతో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.గత ఆదివారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమైన సంగతి తెలిసిందే. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో మరిన్ని చర్చలు, సమావేశాల కోసం సోమవారం వారిని ఢిల్లీలోనే ఉండమని కోరారు. కానీ వారి అపాయింట్‌మెంట్ లభించకపోవడంతో.. ముఖ్యమంత్రి రేవంత్ నిరాశతో హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. అయితే సీఎం, పీసీసీ ప్రెసిడెంట్ శుక్రవారం ఢిల్లీకి రావాలని ఏఐసీసీ మళ్లీ ఆదేశించింది. సీఎం మాత్రం ఢిల్లీకి వెళ్లకుండా హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. అయితే ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అపాయింట్‌మెంట్ ఖరారు కాకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ వెళ్లలేదని గాంధీ భవన్ వర్గాల ద్వారా తెలిసింది.

# ఆర్టికల్ 370 రద్దు అభినందనీయం..



న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : ఇటీవలే కాలంలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నేతలు కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారు. మోదీ ప్రభుత్వ నిర్ణయాలను సమర్థిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ముందు వరుసలో ఉండగా.. ఇప్పుడు ఆ లిస్ట్‌లోకి మరో కాంగ్రెస్ సీనియర్ నేత వచ్చి చేరారు.జమ్ము కశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ తాజాగా సమర్థించారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన అఖిలపక్ష బృందంలో భాగంగా ఇండోనేసియాలో పర్యటించిన ఖుర్షీద్ ఈ సందర్భంగా అక్కడ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కశ్మీర్‌కు చాలాకాలం ఒక పెద్ద సమస్య ఉండేది.ప్రత్యేక హోదా ఇచ్చే రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్ భారతదేశంలోని మిగతా ప్రాంతాల నుంచి జమ్ముకశ్మీర్ వేరుగా ఉందనే భావన చాలా కాలంగా ఉంది. తాము విడిగా ఉన్నామనే అభిప్రాయం అక్కడ చాలామందిలో ఉండేది. అయితే, 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో ఈ భావన తొలిగిపోయింది. ఈ నిర్ణయం జమ్ము కశ్మీర్‌లో అభివృద్ధికి బాటలు వేస్తోంది. కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేశాక అక్కడ ఇటీవల జరిగిన ఎన్నికల్లో 65 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇది కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు దోహదపడిందని' అని ఖుర్షీద్ అన్నారు.

# యూట్యూబర్, జర్నలిస్టు అజయ్ శుక్లాపై సుప్రీంకోర్టు సుమోటో కేసు నమోదు



న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : యూట్యూబర్, జర్నలిస్టు అజయ్ శుక్లాపై సుమోటో కేసు నమోదుకు సుప్రీంకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టుకు చెందిన సీనియర్ న్యాయవాదిపై ఇటీవల శుక్లా తన యూట్యూబ్ ఛానల్‌లో వివాదాస్పద వీడియోను పోస్టు చేశారు. సీనియర్ జడ్జిని కించపరిచే విధంగా ఉన్న ఆ వీడియోను డిలీట్ చేయాలని సుప్రీం ఆదేశించింది. సీజే బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాషి, ఏఎస్ చందూర్‌కర్ ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఇలాంటి కాంటెంట్‌ను మళ్లీ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయరాదు అని కోర్టు ఆదేశించింది.వరప్రద మీడియాకు ఎడిటర్ అయిన శుక్లాకు నోటీసులు కూడా ఇచ్చింది. సీనియర్ జడ్జిపై యూట్యూబర్ శుక్లా చేసిన ఆరోపణలు తీవ్రంగా ఉన్నట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. శుక్లాపై సుమోటో కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు. యూట్యూబ్‌లో చేసిన ఆరోపణలతో న్యాయ వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని, రాజ్యాంగం భావ స్వేచ్ఛను కల్పిస్తున్నదని, కానీ దానికి నిబంధనలు ఉన్నాయని, అత్యున్నత న్యాయస్థానానికి చెందిన జడ్జీని కించపరిచే రీతిలో ఆరోపణలు చేయడం సరైంది కాదు అని, ఇది ధిక్కరణ అవుతుందని, న్యాయ వ్యవస్థకు చెడు పేరు వస్తుందని సీజేఐ తెలిపారు.

## నీట్-పిజి 2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలి: సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ (ఆకాంక్ష న్యూస్) : దేశ వ్యాప్తంగా జూన్ 15న జరుగనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ %-% పోస్ట్ గ్రాడ్యుయేట్ (%చీజుజు-ూ+%) 2025 పరీక్షను రెండు షిఫ్టులకు బదులుగా ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. ఒకే షిఫ్టులో పరీక్షను నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని, పూర్తి పారదర్శకత ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది.కాగా, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించే నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సంజయ్ కుమార్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ జరిపింది.మరోవైపు నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించడం 'ఏకపక్షపాతాన్ని' సృష్టిస్తుందని ధర్మాసనం పేర్కొంది. 'ఏ రెండు ప్రశ్నపత్రాలు ఒకే స్థాయిలో కష్టంగా లేదా సులభంగా ఉంటాయని ఎప్పుడూ చెప్పలేం' అని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో నీట్ పీజీ 2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# డిజిటల్ కరెన్సీ లావాదేవీలు రూ.1,016 కోట్లుగా నమోదు

- క్రితం ఏడాది రూ.234 కోట్లు
- ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ వద్ద 879.58 మెట్రిక్ టన్నుల విలువైన గోల్డ్ నిల్వలు
- 2024-25లో తగ్గిన ఫ్రాడ్.. నష్టాలు మూడింతలు
- బ్యాంకింగ్ మోసాలు 36 వేల కోట్లు..
- బెడిసికొడుతున్న రిజర్వు బ్యాంక్ ప్రయత్నాలు
- రిజర్వుబ్యాంక్ వార్షిక నివేదికలో వెల్లడి



ముంబై(ఆకాంక్ష న్యూస్) : బ్యాంకింగ్‌లో మోసాలను నియంత్రించడానికి రిజర్వు బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రుణ ఖాతాలు, డిజిటల్ చెల్లింపులకు సంబంధించి సంఖ్య పరంగా తగ్గినప్పటికి విలువ పరంగా చూస్తే మాత్రం మూడింతలు పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన తన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.36,014 కోట్ల విలువైన మోసాలు జరిగాయని తెలిపింది. అంతక్రితం ఏడాది రూ.12,230 కోట్ల మోసాలు జరిగాయి. సంఖ్యపరంగా చూస్తే మాత్రం 2023-24లో 36,060 మోసాలు జరగగా, ఆ తర్వాతి ఏడాదికిగాను 23,953కి తగ్గాయి. ప్రధానంగా 122 కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో వర్గీకరించడం వల్లనే విలువ భారీగా పెరిగిందని తెలిపింది. బ్యాంకింగ్ మోసాల్లో డిజిటల్ పేమెంట్లు, కార్డు, ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. మొత్తం మోసాల్లో 60 శాతం మోసాలు ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనే జరిగాయని తెలిపింది. మొత్తం విలువల్లో వీటి వాటా 71 శాతంగా ఉన్నది. కార్డు/ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా 13,516గా నమోదయ్యాయి. మొత్తం 23,956 మోసాల్లో వీటి వాటా 56.5 శాతంగా ఉన్నది. లక్ష రూపాయల కంటే అధికంగా నమోదైన మోసాల గురించి ఆర్బీఐ వివరించింది.

## 25% పెరిగిన కరెన్సీ ప్రింటింగ్ ఖర్చులు

కరెన్సీ ప్రింటింగ్ కోసం పెట్టే రిజర్వుబ్యాంక్ గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తున్నది. గతేడాదికిగాను కరెన్సీల ప్రింటింగ్ కోసం రూ.6,372.8 కోట్ల నిధులను ఖర్చు చేసింది. అంతక్రితం ఏడాది ఖర్చు చేసిన రూ.5,101.4 కోట్లతో పోలిస్తే 25 శాతం పెరిగినట్టు తన వార్షిక నివేదికలో వెల్లడించింది. నోట్ల సంఖ్య ఆరు శాతం అధికం కాగా, విలువ పరంగా చూస్తే 5.6 శాతం పెరిగాయి. కరెన్సీ ప్రింటింగ్‌లో రూ.500 నోట్ 86 శాతం వాటా కలిగివున్నది. క్రితం ఏడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. అలాగే రూ.10 డినామినేషన్ బ్యాంక్ నోట్ వాటా 16.4 శాతంగా ఉన్నది. మొత్తం బ్యాంక్ నోట్ల సర్క్యులేషన్‌లో రూ.10, రూ.20, రూ.50 మొత్తంగా 31.7 శాతం వాటా కలిగివున్నది. రెండేండ్ల క్రితం రద్దు చేసిన రూ.2 వేల నోట్లలో ఇప్పటి వరకు 98.2 శాతం నోట్లు బ్యాంకుల వద్ద జమ అయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో రూ.2, 5, 10, 20, 50, 100, 200, 500 నోట్లు చలామణిలో ఉన్నాయి.రిజర్వు బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ ఏడాది ప్రాతిపదికన 8.20 శాతం ఎగబాకి రూ.76.25 లక్షల కోట్లకు చేరుకున్నది. నగదు నిల్వలు అత్యధికంగా ఉండటంతో గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్..కేంద్ర ప్రభుత్వానికి రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది. పసిడి ఆస్తులు 52.09 శాతం అధికమవగా, దేశీయ పెట్టుబడులు 14.32 శాతం, విదేశీ ఇన్వెస్ట్‌మెంట్లు 1.70 శాతం అధికమయ్యాయి.

## పసిడి నిల్వలు హైజంప్

రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న పసిడి నిల్వలు రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన వార్షిక నివేదికలో పసిడి విలువ ఏడాది ప్రాతిపదికన 57.12 శాతం ఎగబాకి రూ.4,31,624.8 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతోపాటు ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే విలువ పెరిగిందని వెల్లడించింది. మార్చి 31, 2024 నాటికి గోల్డ్ రిజర్వులు రూ.2,74,714.27 కోట్లుగా ఉన్నది.ముక్కలు చేసిన నోట్లతో కణ బోర్డులను తయారు చేస్తున్నారు.డిజిటల్ కరెన్సీ లావాదేవీలు రూ.1,016 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది రూ.234 కోట్లుగా ఉన్నాయి.ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ వద్ద 879.58 మెట్రిక్ టన్నుల విలువైన గోల్డ్ రిజర్వులు ఉన్నాయి. అంతక్రితం ఏడాది 822.10 మెట్రిక్ టన్నులు ఉన్నాయి. 311.38 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి ఆస్తులు కలిగివుండగా, మిగతా 568.20 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ల వద్ద ఉన్నది.గడిచిన ఆర్థిక సంవత్సరంలో అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల విలువైన పసిడిని కొనుగోలు చేసింది.

# సక్రమంగా విధులు నిర్వహించండి...ఆర్జీ-3, ఎపిఎ జీయం

రామగిరి. పెద్దపల్లి జిల్లా (ఆకాంక్ష న్యూస్) ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకొని, సక్రమంగా విధులు నిర్వహించాలని రామగుండం -3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులి అన్నారు. 2024 సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 100 మస్టర్లు చేయని వారు ఈ సంవ్సరంలో ఏప్రిల్ నెల వరకు కనీసం 50 పనిదినాలు (మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు సిఎస్ సిఓఏ క్లబ్ నందు శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఆర్జీ -3, ఎపిఎ ఏరియాలో గైర్హాజరు అవుతున్న 282 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 164 మంది కౌన్సిలింగ్ కు హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరి గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనారోగ్య సమస్య లు ఉన్న ఉద్యోగులు కంపెనీ అందించే వైద్య సదుపాయాలనుఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యం తో విధుల్లో చేరాలని,ఉద్యోగుల గైర్హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతోపాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాదించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని జియం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది పదోన్నతులు సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని, విధులకు సక్రమంగా హాజరుకావాలని తెలిపారు. గైర్హాజరు కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు భవిష్యత్తులో తమ ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, మేనేజర్ జనార్ధన్, డివైపిఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ మతీన్ హుస్సేన్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, పిట్ సెక్రటరీలు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఖరీఫ్ అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు

కమాన్ పూర్(ఆకాంక్ష న్యూస్) : మండలంలోని గుండారం, సిద్ధపల్లి, నాగారం గ్రామాల్లో శుక్రవారం "వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్" పేరుతో ముందస్తు ఖరీఫ్ రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మరియు కేవీకే రామగిరి ఖిల్లా సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.ఈ కార్యక్రమంలో మంథని వ్యవసాయ శాఖ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజనీ, కేవీకే రామగిరి ఖిల్లాకు చెందిన శాస్త్రవేత్తలు వెంకన్న, కిరణ్, హైదరాబాద్ ఐసీఏఆర్‌కు చెందిన ప్రధాన శాస్త్రవేత్తలు సురేష్, బాబ్జీ, పాల్ యాదవ్, గిరీష్, ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. వారు రైతులకు ఖరీఫ్ సీజన్ పంటల సాగుపై విశదంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే సిద్ధమవ్వాలని సూచించారు. సహజ వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యాన్ని వివరించారు. ముందస్తు సాగు విధానాలు, పచ్చిరొట్టు పంటల వాడకంతో భూమి సారాన్ని మెరుగుపర్చుకోవచ్చని చెప్పారు. అలాగే, అధిక దిగుబడి ఇచ్చే, చీడపీడలను తట్టుకునే విత్తనాలనే ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధీకృత విత్తన షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, వాటి రశీదులను పంట కాలం ముగిసే వరకు భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విత్తన శుద్ధి తప్పనిసరి అని హెచ్చరించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పశువుల పేడ, కోళ్ల ఎరువు వంటి సేంద్రీయ ఎరువులను ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. పురుగు మందుల వాడకాన్ని అవసరానికి మించి చేయరాదని, ఎరువులు, చీడపీడల యాజమాన్యంలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, ఏఈఓలు అనుష, శ్వేతతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులంతా ఈ అవగాహన కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి, అనేక సందేహాలకు పరిష్కారాలు పొందారు.

## స్మశానవాటిక భూమి అంశంపై అప్పాయిపల్లిలో ఉద్రిక్తత...

కొడంగల్(ఆకాంక్ష న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో మెడికల్ అండ్ వెటర్నరీ కళాశాల నిర్మాణానికి గ్రామస్థుల వ్యతిరేకత ఎదురైంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన 60 ఎకరాల భూమిలో మెడికల్ కళాశాల నిర్మాణాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామ శివారులోని 19వ సర్వే నంబరులో కేటాయించిన భూమిలో ఇప్పటికే గ్రామానికి చెందిన స్మశానవాటిక ఉన్నదని, అదే భూమిలో కాలేజీ నిర్మాణం ప్రారంభించడాన్ని గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఊరికి స్మశానం లేకుండా కాలేజీ ఎలా కట్టతారని ప్రశ్నించారు. గ్రామ భవిష్యత్తు విస్తరణను దృష్టిలో పెట్టుకొని, స్మశానవాటికకు కనీసం ఐదు ఎకరాలు ప్రత్యేకంగా కేటాయించిన తరువాత మాత్రమే కాలేజీ పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.ఇందుకు సంబంధించిన ఆందోళనను గ్రామస్తులు అధికారులకు స్పష్టంగా తెలియజేశారు. స్మశానవాటిక గ్రామానికి ఆనుకొని ఉండడం వల్ల భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన భూమి కేటాయింపు లేకుండా ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ముందుకు వెళ్లరాదని స్పష్టం చేశారు.

# ఇసుక టిప్పర్ల లారీ బీభత్సం...



మహబూబ్‌నగర్(ఆకాంక్ష న్యూస్) : మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలంలో ఇసుక టిప్పర్ల అధిక వేగం మరోసారి ప్రాణం తీసింది. శుక్రవారం జరిగిన ఘటనలో ఒక ద్విచక్ర వాహనదారుడు టిప్పర్ ఢీకొన్న ఫలితంగా అక్కడికక్కడే మరణించాడు. వివరాల్లోకి వెళ్తే, మంతన్ గౌడ్ గ్రామానికి చెందిన గోసాయి అంజప్ప (47) శుక్రవారం ఉదయం సిలిండర్ స్టవ్ మరమ్మతుల పనితో సంబంధించి మరో గ్రామానికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో గొల్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద మక్తల్ నుండి మహబూబ్‌నగర్ వైపు వెళ్తున్న ఇసుక టిప్పర్ అతనిని ఢీకొట్టింది. ఢీ కొట్టిన అనంతరం వాహనం కొన్ని మీటర్లు ఈడ్చుకెళ్లడంతో అంజప్ప అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అంజప్పకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్టు గ్రామస్థులు తెలిపారు. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేశారు.

## అధికారం అండగా టిప్పర్ల రౌడీతనం...

ప్రజల ప్రాణాలు పొసిగస్తున్న ఈ ప్రమాదాల వెనుక అధికార పార్టీకే చెందిన ఇసుక కాంట్రాక్టర్ల నిర్వాహక తీరే కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట అనుమతులు లేకపోయినప్పటికీ వందలాది టిప్పర్లతో ఇసుక రవాణా కొనసాగుతుండటంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అధికారులు దీనిపై స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే రోజు మరో టిప్పర్ జక్లేర్ స్టేజీ వద్ద ఓ ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సు వెనుకభాగానికి స్వల్ప నష్టం ఏర్పడినప్పటికీ, ప్రయాణికులు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు.

## చర్యలతో మార్పు తప్పనిసరి....

ప్రస్తుతం ఇసుక రవాణా పేరుతో జరుగుతున్న వేగాల దుర్వినియోగం పట్ల సంబంధిత శాఖలు, ట్రాఫిక్ పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగ చేయాలి:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.

**చిత్తూరు, (ఆకాంక్ష న్యూస్) మే 30 :** సమయం ఉన్నపుడు ప్రతి ఒక్కరు యోగ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్సవాలలో బాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రీ మెగా యోగ కార్యక్రమం శుక్రవారం ఉదయం స్థానిక పోలీసు శిక్షణ మైదానం నందు 4 వేల మందితో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా అటవీ శాఖ అధికారిణి భరణి,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సుధారాణి ముఖ్య అతిథిదులుగా పాల్గొన్నారు. యోగ కార్యక్రమం అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో 4 వేల మంది యోగాసనాలు చేయడం జరిగిందని తెలిపారు. సమయం ఉన్నపుడు ప్రతి ఒక్కరు యోగ చేయడంవల్ల ఎలాంటి మెడికల్ ఖర్చులు ఉండవని తెలిపారు. మే




21 నుండి జూన్ 21 వరకు యోగ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేశారని,జిల్లాలో ఆరు యోగ కార్యక్రమాలు నిర్వయించాలని ప్రభుత్వం ఆదేశించి యున్నారని, అందులో భాగంగా జిల్లా లో ఇప్పటికే రెండు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పెనుమూరు మండలం, పులిగుండు, చౌడేపల్లి మండలం,బోయకొండ, కుప్పం నియోజకవర్గం లో ననియాల, కంగుంది పోర్టు నందు యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జూన్ ఒకటి నుండి జిల్లా వ్యాప్తంగా జిల్లాలో 500 మందికి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇప్పించడం జరిగిందని వీరి ద్వారా జిల్లాలో 6 వేల మందికి శిక్షణ ఇప్పించి జూన్ ఒకటి నుండి జూన్ 20 వరకు ప్రతి మండలంలోనూ గ్రామంలోనూ యోగా గురించి పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు.జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేయడమేమనగా సమయం ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ యోగ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని,ఎలాంటి మెడికల్ ఖర్చు ఉందని తెలిపారు. యోగ గురించి పూర్తి అవగాహన చేసుకొని యోగ ప్రాణాయామం చేయడం వల్ల ప్రశాంతత,ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా, శ్వాస పెరుగుతుందని అందుకోసం ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగ చేసుకోవాలని చూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ.కె.మోహన్ కుమార్,ఆర్డీ ఓ.భవాని, జడ్పీ సి ఈ ఓ.రవి కుమార్ నాయుడు,సిపి ఓ.సాంబశివ రెడ్డి,ఉద్యాన శాఖ డి డి.మధుసూదన్ రెడ్డి,జిల్లా పర్యాటక శాఖ అధికారిణి గౌరి,జిల్లా అగ్నిమాపక అధికారి పెద్దిరెడ్డి, మెప్మా పి.డి. రాధమ్మ,డ్వామా ఏ పి డి.మల్లి ఖార్జున,డి యల్ డి ఓ.రవి కుమార్,స్త్రీ శు సంక్షేమ శాఖ పిడి.వెంకటేశ్వరి,దేవాదాయశాఖ సహాయం కమిషనర్ చిట్టెమ్మ, యోగ గురువు శ్రీనివాసులు నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరడుగట్టిన ఉగ్రవాదులు మసూద్ అజార్, హాఫీజ్ సయీద్‌ను అప్పగించండి



**న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం సైనిక చర్య మాత్రమే కాదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అది ఉగ్రవాదంపై మూకుమ్మడి దాడి అని పేర్కొన్నారు. పాక్ ఉగ్రవాదులను నాశనం చేసేందుకు ఏ పద్ధతినైనా అనుసరిస్తామన్నారు. పాక్ ఊహించలేని పద్ధతుల్లో ఆ చర్యలు ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పాకిస్థాన్ ఆడుతున్న ప్రమాదకర ఉగ్రవాద ఆట ఇప్పుడు ముగిసిందని వ్యాఖ్యానించారు.యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ సందర్శించారు. ఈ సందర్భంగా పాక్ కు కీలక హెచ్చరికలు జారీ చేశారు. తమ గడ్డపై ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ నిర్మూలించాలని హెచ్చరించారు. పాకిస్థాన్ చర్చలకు సిద్ధంగా ఉంటే ముందు ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాలన్నారు. కరడుగట్టిన టెర్రరిస్ట్‌లు మసూద్ అజార్ , హాఫీజ్ సయీద్ ను భారత్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు. భారత నౌకాదళం పరాక్రమాన్ని పాకిస్థాన్ ఇంకా చూడలేదని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. సమగ్రమైన రీతిలో సాగిన ఆపరేషన్‌లో భారతీయ నౌకాదళ పాత్ర కూడా అద్భుతమైందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పాకిస్థానీ నేలపై ఉన్న ఉగ్ర స్థావరాలను ఐఏఎఫ్ ధ్వంసం చేస్తే, ఆరేబియా సముద్రంలో ఉన్న భారత యుద్ధ నౌకలు.. పాకిస్థానీ నేవీని తీరానికి పరిమితం చేశాయన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన సంబంధించి పటిష్టంగా ఏర్పాట్లు



**డా"బి.ఆర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం (ఆకాంక్ష న్యూస్) (మే 30)** ముమ్మిడివరం నియోజకవర్గం ఈనెల 31వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారి పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చెప్పనట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, ముఖ్యమం త్రివర్యులు పర్యటనల కన్వీనర్ పెందుర్తి వెంక టేష్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి కృష్ణారావుల తో కూడిన బృందం హెలిపాడ్ ప్రజావేదిక, చెరువు పూడికతీత పనులు, పార్టీ క్యాడర్ సమావేశ ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పర్యట నలకు సంబంధిం చిన ఏర్పాట్లపై విధులు బాధ్యతలు కేటాయించిన అధి కారులకు పలు సూచ నలు ఆదేశాలు జారీ చేశా రు. పటిష్టమైన ఏర్పాట్ల నడుమ ముఖ్యమంత్రి వర్యుల పర్యటనను ప్రజా వేదిక, బంగారు కుటుంబాల దత్తత, సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ ఇతర కార్యక్రమాలను విజ యవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో ఆర్డీవోలు కె మాధవి, పి శ్రీకర్, డి అఖిల సర్వ శిక్ష అభియాన్ సహాయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి మమ్మీ, ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు పంచా యతీరాజ్ ఎస్సీ పి రామకృష్ణారెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ సి సిహెచ్ ఎన్వీ కృష్ణారెడ్డి వివిధ శాఖలకు చెందిన అధి కారులు పాల్గొన్నారు.



# గోదావరిలో స్థానానికి దిగి మృతి చెందిన కుటుంబాలను యర్రగురువులో పరామర్శించిన ఎమ్.పి.పి, జడ్పీటీసీ

**డా"బి.ఆర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం (ఆకాంక్ష న్యూస్) (మే 30)** ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ పరిది గోదావరి లో స్నానానికి దిగి గల్లంతై మృతి చెందిన వారిలో ఐ.పోలవరం మండలం ఎర్రగరువు గ్రామం నకు చెందిన వడ్డి మహేష్, వడ్డి రాజేష్ కుటుంబాన్ని ఐ పోలవరం మండల అధ్యక్షరాలు మోర్త రాణి మిరియం జ్యోతి, ఐ పోలవరం జెడ్పీటీసీ సభ్యులు ముదునూరి సతీష్ రాజు పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు మరణించటం చాలా దురదృష్టకారమని,కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు. మోర్త చిన్న, ముదునూరి ఫణి రాజు,రేవు అప్పారావు,మురళి.



# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...



**రామగిరి.పెద్దపల్లి జిల్లా (ఆకాంక్ష న్యూస్)** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56 వ జన్మదిన వేడుకలు రామగుండం-3 జిఎం కార్యాలయ ఆవరణలో ( ఐ ఎన్ టి యు సి) బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లం శ్రీను మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం నిర్విరామంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఫిట్ సెక్రటరీ తోట రవికుమార్ మాట్లాడుతూ సింగరేణి యజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్ట్ కార్మికులకు5000/- రూపాయల బోనస్ ఇప్పించిన ఘనత శ్రీధర్ బాబు ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ తోట రవికుమార్, జిఎం కమిటీ మెంబర్ టీ మల్లికా, సెంట్రల్ కమిటీ మెంబర్స్,జ్యోతి,లావణ్య,వేద,మమత, పోచయ్య మరియు వివిధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందుర్తి ఉపాధ్యాయుడు ఓదెలు కుమార్‌కు రాష్ట్ర పరిశీలకుడిగా కీలక బాధ్యత



**చిగురుమామిడి(ఆకాంక్ష న్యూస్) :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న భాషబత్తిని ఓదెలు కుమార్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. విద్యా రంగంలో అత్యాధునిక బోధనా పద్ధతుల వినియోగం, సాంకేతికత కలగలిపిన బోధనకు గుర్తింపుగా ఆయనను రాష్ట్ర విద్యాశాఖ, ఎస్సీఆర్టీ (%ాజజు=%) ద్వారా రాష్ట్ర పరిశీలకుడిగా నియమించింది.ఈ నెల 13వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల కేంద్రాల్లో నిర్వహించనున్న భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాల్లో ఆయన పరిశీలన చేస్తారు. పాఠశాలలలో నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, “విద్యార్థులకు అభిరుచి కలిగించేలా, వారి అవగాహన పెరిగేలా పాఠాలు బోధించాలి. అందుకోసం విద్యార్థుల చుట్టూ ఉన్న పరిసరాలను ఉపయోగించుకుంటూ, టీఎల్ఎమ్ (%ఱఋఎష్ట్రఱఅస్త్ర ాఘఞతీఱఅఱఅస్త్ర మీఘవతీఞఋశ్రీ%) ను సృజనాత్మకంగా వినియోగించాలి,” అని ఓదెలు కుమార్ సూచించారు. శిక్షణ కార్యక్రమాల్లో సైన్స్ అధికారులు, కోర్సు డైరెక్టర్లు, జిల్లా రిసోర్స్ పర్సన్లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఇంత విశిష్టమైన బాధ్యత చేపట్టిన ఓదెలు కుమార్‌కు స్వగ్రామమైన రేకొండలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు ఘనంగా అభినందనలు తెలిపారు.

# జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## అమరవీరుల స్తూపం దగ్గర పూలతో అందంగా అలంకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు



**వికారాబాద్ జిల్లా/ పరిగి ((ఆకాంక్ష న్యూస్) ):** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణ కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదిక ను పూలతో అందంగా అలంకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు, నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ, గ్రామ పంచాయతీ అధికారులకు నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అదనపు ఎస్పీ టి.వి.హనుమంత్ రావు, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ ముక్త్‌సర్ సాహిబ్‌లో ఘోర ప్రమాదం...



**చండీగఢ్(ఆకాంక్ష న్యూస్) :** పంజాబ్ రాష్ట్రం శ్రీ ముక్త్‌సర్ సాహిబ్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సింగ్‌వాలా గ్రామ శివార్లలో ఉన్న బాణసంచా తయారీ మరియు ప్యాకేజింగ్ యూనిట్‌లో శుక్రవారం ఉదయం అప్రతిష్ఠితంగా పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రత అంతగా ఉండటంతో రెండు అంతస్తుల భవనం పూర్తిగా కూలిపోయింది.ఈ ప్రమాదంలో ఐదుగురు వలస కూలీలు మృతి చెందగా, సుమారు 30 మంది గాయపడినట్టు తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాల కింద చిక్కుకున్న బాధితులను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. పేలుడు తార్సేమ్ సింగ్‌కు చెందిన బాణసంచా కర్మాగారంలో జరిగినట్టు లాంబి డీఎస్పీ జస్పాల్ సింగ్ వెల్లడించారు. పేలుడుకు గల కారణాలపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల్లో ఎక్కువ మంది ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందినవారని పేర్కొన్నారు. మృతులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.ఈ ఘటన పట్ల స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.